**Name of the Publication:** Vishalandhra

**Date:** 22.11.2013

**Edition:** Vijayawada

**Headline:** Cholomandalam "Sacha Saathi"



# చోళమండలం 'సచ్చా సాథీ'

విజయవాడ (వి.వి): మురుగప్ప గ్రూపుకు చెందిన ఆర్థిక సేవల విభాగం చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ స్థానిక ఆటోనగర్‌లో 'సచ్చా సాథీ' పేరిట రెండు రోజుల సామాజిక అవగాహన కార్యక్రమం ప్రారంభించింది. ట్రక్కర్లు, డ్రైవర్లు మరియు ఫ్లీట్ నిర్వాహకుల అవసరాలను అర్థం చేసుకునే లక్ష్యంతో ఈశిబిరాన్ని ఏర్పాటుచేయటంతో పాటుగా సుశిక్షితుల సూచనలు మరియు కౌన్సిలింగ్ ద్వారా వారి జీవితాలకు అదనపు విలువను తగు రీతిలో సహాయం అందిస్తున్నారు. ఈశిబిరంలో పలు కార్యక్రమాలైనటువంటి ఆరోగ్య పరీక్షలు, వాహన నిర్వహణ సలహాలు, భద్రంగా వాహనం నడపటంలో మెళకువలు, ప్రాథమిక చికిత్స శిక్షణ, రుణాలు మరియు పథకాల పట్ల అవగాహన, వారి పిల్లల ప్రత్యేకమైన కెరీర్ కొరకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ శిబిరంకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈశిబిరంలో ఆరోగ్య అవగాహన వ్యాయామాన్ని నిర్వహించడంతోపాటు, వ్యక్తిగత భద్రత, రక్షణాత్మక డ్రైవింగ్‌కు సంబంధించిన సుశిక్షితమైన శిక్షణను కూడా అందించారు.